సాక్షి 24|7
చిత్తూరు
ఆదివారం 7-1-2018

సౌకర్యాల్లే 'మండీ'..! దామలచెరువు మ్యాంగో మార్కెట్‌లో తిష్టవేసిన సమస్యలు 3లో

"మా కోసం వందల మైళ్లు నడిచొచ్చావన్నా.. నీ ప్రేమానురాగాలు మరిచిపోమన్నా..స్వర్గీయ రాజశేఖరరెడ్డి పాలనలో మాకెంతో మేలు జరిగిందన్నా. నువ్వు కూడా మమ్మల్ని అలాగే చూసుకుంటావని నమ్మకముందన్నా..నీ రాకతో ఈరోజు పండగేనన్నా..ముబారక్ అన్నా..

(చల్లావారిపాలెంలో శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆత్మీయతను పంచుకున్న అక్కాచెల్లెమ్మలు)






చల్లావారిపాలెంలో బీడీ కార్మికులకు జగన్ అభివాదం

గుండెల్లో నిలువెల్లా..

పుంగనూరు నియోజకవర్గం కల్లూరులో శనివారం మధ్యాహ్నం జరిగిన మైనారిటీల ఆత్మీయ సదస్సుకు జిల్లా నలు మూలల నుంచి వేలాదిగా ముస్లింలు తరలివచ్చారు. విపక్షనేత వైఎస్ జగన్ మైకు పట్టుకుని వేదికపై 'సలామా.. లేకుమ్' అనగానే ప్రాంగణమంతా జై జగన్ అంటూ హోరెత్తింది. ఇదే సదస్సులో ఆయన ముస్లింల సంక్షేమం కోసం ప్రకటించిన హామీలు, లక్ష్యాలకు ముస్లిం మైనారిటీ వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జననేత ప్రసంగించినంత సేపూ ప్రాంగణమంతా కరతాళ ధ్వనులతో హోరెత్తింది.

- సాక్షి ప్రతినిధి, తిరుపతి







నేడు పాఠశాలలు నిర్వహించాలి

డీఈఓ పాండురంగస్వామి

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేసే పాఠశాలలన్నీ ఆదివారం కచ్చితంగా పనిచేయాలని డీఈఓ పాండురంగస్వామి ఆదేశించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం పాఠశాలలు నిర్వహించాలని విద్యాశాఖాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని కచ్చితంగా పెట్టాలని తెలిపారు. జన్మభూమిని పురస్కరించుకుని ప్రైవేట్ పాఠశాలల్లో కచ్చితంగా క్రీడా పోటీలు పెట్టాలని చెప్పారు.







కల్లూరు సమీపంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడుస్తున్న పార్టీ ఎంపీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి, ఎంపీలు వరప్రసాదరావు, మిథున్‌రెడ్డి, కల్లూరులో నిర్వహించిన ముస్లింల ఆత్మీయ సదస్సులో పార్టీ మైనారిటీ విభాగం నేతలు రెహమాన్, ఖాదర్‌బాషా, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు మిథున్, వరప్రసాదరావు



సౌకర్యాల్లే‘మండీ’..!

అది బ్రిటీష్ కాలం నుంచి మామిడి వ్యాపారానికి కేంద్రబిందువుగా గుర్తింపు.. మ్యాంగో మార్కెట్‌లో రెండో ముంబయిగా పేరు ప్రఖ్యాతలు.. ఏటా రూ.100 కోట్లకు పైగా లావాదేవీలు.. ఇది ఘనత వహించిన పాకాల మండలంలోని దామలచెరువు మ్యాంగో మండీల చరిత్ర. ప్రభుత్వ నిర్లక్ష్యం, పంచాయతీ, మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయ లోపంతో అసౌర్యాలతో కునారిల్లుతోంది. కోట్లలో వ్యాపారం జరుగుతున్నా.. లక్షల్లో పన్నులు వసూలు చేసుకుంటున్నా.. అక్కడ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చొరవ చూపకపోవడం బాధాకరం.

పాకాల మండీలు	ప్రారంభం	ప్రారంభంలో మండీలు	ప్రస్తుతం మండీలు	ఏటా జరిగే వ్యాపారం
	1927	12	130	100 కోట్లు

- ఏటా రూ.100 కోట్ల వ్యాపార లావాదేవీలు
- పంచాయతీ, మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయ లోపం
- ‘మరుగు’కూ అవస్థలే
- దామలచెరువు మ్యాంగో మార్కెట్‌లో తిష్టవేసిన సమస్యలు
- పట్టించుకోని ప్రభుత్వం

తిరుపతి రూరల్: పాకాల మండలం దామలచెరువు మ్యాంగో మండీల్లో బ్రిటీష్ పాలన నుంచి అంటే 1927వ సంవత్సరం నుంచి మామిడి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మొదట్లో కేవలం 12 మండీల ద్వారానే ఇక్కడ మామిడి క్రయవిక్రయాలు జరిగేవి. నాటి నుంచే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి నాణ్యమైన మామిడి ఉత్పత్తులను తీసుకెళ్లేవారు. ఎక్కువగా నాటి బొంబాయి నుంచి ఎక్కువగా వ్యాపారులు వచ్చి ఇక్కడ దొరికే మామిడి కాయలను విదేశాలకు సైతం ఎగుమతి చేసేవారు. అందుకే మామిడి వ్యాపారంలో దామలచెరువును రెండో ముంబయిగా పిలిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు నుంచి రైతులు తాము పండించిన మామిడి కాయలను ఇక్కడికి తీసుకువస్తారు. ప్రస్తుతం ఇక్కడ ఐదు వీధుల్లో 130 మండీలు ఉన్నాయి. సీజన్‌లో అంటే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో దాదాపు రూ.100 కోట్ల వ్యాపార లావాదేవీలు ఇక్కడ జరుగుతాయి.


దామలచెరువులోని మామిడి కాయల మండీలు

సమస్యలకు నిలయం.. రైతులకు నరకం..

మ్యాంగో మండీల్లో కోట్లలో వ్యాపార లావాదేవీలు జరుగుతుండగా, పంచాయతీకి, పాకాల మార్కెట్ యార్డుకు రూ.లక్షల్లో ఆదాయం వస్తోంది. అయినా ఇక్కడ ఎక్కడ సమస్యలు అక్కడే తిష్టవేశాయి. కనీసం మరుగుదొడ్లు కూడా లేని దుస్థితి. రోడ్లు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తాయి. వీధుల్లో భరించలేని దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతిరోజు వేలల్లో వచ్చే వ్యాపారులు, రైతులు వసతి, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. మట్టిరోడ్ల వలన దుమ్ము, ధూళి రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. డ్రైనేజి వ్యవస్థ కూడా అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా మండీల్లో సమస్యలను తొలగించి, మండీలకు ఉన్న ఘన చరిత్రను కాపాడాల్సిన బాధ్యత పంచాయతీ, మార్కెటింగ్ శాఖతో పాటు జిల్లా అధికారులపై ఉంది.



పట్టించుకోవడం లేదు...

సీజన్‌లో మామిడి వ్యాపారం నిమిత్తం వేల సంఖ్యలో ఇక్కడికి వాహనాలు వస్తూపోతూ ఉంటాయి. అయితే ఇక్కడ సరైన రోడ్లు లేకపోవడం వలన దుమ్ము, ధూళితో ప్రజలు, వ్యాపారులు అ వస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సరైన రోడ్లు నిర్మించాలి. రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్న ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని పట్టించుకోకపోవడం దారుణం.

- లతీఫ్, దామలచెరువు

ఘనచరిత్రను కాపాడాలి....



దామలచెరువు మండీలు అంటే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. దేశ, విదేశాల నుంచి వచ్చే వ్యాపారులతో పాటు రైతులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మనం సిగ్గుపడాల్సిందే. డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచాలి. ప్రజా మరుగుదొడ్లను నిర్మించాలి. మండీల ఘన చరిత్రను కాపాడాలి.

-రహీం, దామలచెరువు, వ్యాపారి

పరిహారం ఇవ్వకుంటే సీఎంను అడ్డుకుంటాం

- అపోలో టైర్స్ భూ బాధితుల తరఫున సబ్ కలెక్టర్‌కు విన్నవించిన సీపీఎం

వరదయ్యపాళెం: అపోలో టైర్స్‌కు కేటాయించిన భూములకు పరిహారం ఇవ్వకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటామని సీపీఎం సత్యవేడు డివిజన్ కార్యదర్శి దాసరిజనార్దన్ తెలిపారు. శనివారం చిన్న పాండూరు సమీపంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వచ్చిన తిరుపతి సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్‌ను భూ బాధితులు కలిశారు. 40 మంది గిరిజనులకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. సమస్యలను విన్న సబ్ కలెక్టర్ అందరికీ పరిహారం అందుతుందని, రికార్డుల ఇబ్బంది కారణంగా ఆలస్యమవుతోందన్నారు.

ప్రజాసంకల్ప యాత్ర ఏర్పాట్ల పరిశీలన

పాకాల: ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం నిర్వహించనున్న పాదయాత్ర ఏర్పాట్లను చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పరిశీలించారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పదిపుట్లబైలు గ్రామం నుంచి ఆదివారం ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో పెద్దయెత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణస్వామి, చిత్తూరు పార్లీమెంటరీ నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి శ్రీనివాసులు, తుడా మాజీ చైర్మన్ ఎల్‌బీ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్ ఆర్ జయదేవ్‌నాయుడు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దామినేటి కేశవులు పాల్గొన్నారు.


రచ్చబండ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, చిత్తూరు సమన్వయకర్త జంగాలపల్లి

ఐదుగురు ఎర్ర స్మగ్లర్ల అరెస్టు

- 13 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

రేణిగుంట : రేణిగుంట–తిరుపతి మార్గంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ఐదుగురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్టు గాజులమండ్యం ఎస్‌ఐ జాన్‌కెనడీ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం రేణిగుంట – తిరుపతి మార్గంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్దకు చేరుకున్నామని చెప్పారు. అక్కడ స్విఫ్ట్ కారులో ఎర్రచందనం స్మగ్లర్లు తమను చూసి కత్తులు, కర్రలతో దాడికి దిగారని పేర్కొన్నారు. తాను, పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని వివరించారు. విచారణలో వారు తిరుపతి కుమారితోపునకు చెందిన షేక్ నయూముల్లా అలియాస్ చోటు(25), తిరుపతి రూ రల్ దామినేడుకు చెందిన సతీష్(25), తిరుపతి చింతకాయలవీధికి చెందిన షేక్ మహ్మద్ అలీ(25), టౌన్‌క్లబ్ ఇందిరానగర్‌కు చెందిన కె.చరణ్‌కుమార్(25), కొర్లగుంటకు చెందిన చంద్రశేఖర్(25)గా తేలిందన్నారు. వీరు ఏడాదిన్నరగా తిరుపతికి చెందిన మున్నా అనే ఎర్రస్మగ్లర్‌తో కలిసి ఎర్రచందనం దుంగలను తమిళనాడుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి నుంచి 363 కిలోల 13 ఎర్రచందనం దుంగలు, రెండు కత్తులు, మూడు కర్రలు, నాలుగు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.


గజిబిజగా వరి పంటను తొక్కిన గజరాజులు

పంట పొలాలపై గజరాజుల ప్రతాపం

గంగవరం: మండలంలోని జరావారిపల్లె, మన్నార్ నాయునిపల్లె గ్రామ పొలాలపై శుక్రవారం రాత్రి ఏనుగులు ప్రతాపం చూపించాయి. జరావారిపల్లెకు చెందిన మునస్వామి గౌడు, నారాయణ గౌడు, మన్నార్ నాయునిపల్లెకుచెందిన కృష్ణమూర్తి వరిపైరును, మన్నార్‌నాయునిపల్లెకు చెందిన శేఖర్, ఆనంద్, నీలకంఠయ్య మామిడి తోటలను నాశనం చేశాయి. రూ.రెండు లక్షల రుపాయల మేర నష్టపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. వారానికి రెండుసార్లు పొలా లపై దాడులు చేస్తున్నాయని వాపోయారు. అటవీ సమీప గ్రామాలకు తరచూ ఏనుగులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా పరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఒకవైపు ట్రంచ్‌లు ఏర్పాటు చేస్తున్నా మరో వైపు నుంచి అవి పొలాల్లోకి వస్తున్నాయని, దీనిపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



పాడిరైతు దోపిడీ పాలు

పాడిరైతు తనను కాపాడే వారికోసం దిక్కులు చూస్తున్నాడు. ప్రైవేటు డెయిరీల దోపిడీ మితిమీరిపోతుండడంతో పాలకు గిట్టుబాటు ధర లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడంతో చితికిపోతున్నాడు. ఈ తరుణంలో ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ప్రతిపక్షనేత, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాడి రైతులను ఆదుకుంటామని, లీటరు పాలకు రూ.4 చొప్పున రాయితీ ఇస్తామని హామీ ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

- **పాలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు**
- **మితిమీరుతున్న ప్రైవేటు డెయిరీల దోపిడీ**
- **పట్టించుకోని ప్రభుత్వం**
- **ప్రతిపక్ష నేత హామీతో పాడి రైతుల్లో హర్షం**

చిత్తూరు అగ్రికల్చర్: జిల్లాలోని రైతులు పంటల సాగుతోపాటు, అధికంగా పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మొత్తం 3.80 లక్షల కుటుంబాలు 9,25,466 పాడి ఆవులు, 84,210 గేదెలను పోషిస్తూ ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు దాదాపు 34 లక్షల లీటర్ల మేరకు పాల ఉత్పత్తి జరుగుతోంది. ఇందులో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 94 బీఎంసీయూ (బల్క్ మిల్క్ సెంటర్ యూనిట్)లకు 3 లక్షల లీటర్లు, 42 ప్రైవేటు డెయిరీలకు 13 లక్షల మేరకు విక్రయిస్తున్నారు.


గిట్టుబాటు కాని ధర..

ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా పాడిరైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. రైతులకు లీటరు పాలకు కనీసం రూ.30కి తక్కువ కాకుండా వస్తేనే కొంతమేరకు గిట్టుబాటు అవుతుంది. అయితే ప్రైవేటు డెయిరీలు ఎస్‌ఎన్‌ఎఫ్, ఫ్యాట్‌ల ఆధారంగా పాలకు రేటు నిర్ణయించడం, దానిలోనూ ట్యాక్స్‌లు తదితరాలంటూ కోతలు విధిస్తున్నారు. ఎస్‌ఎన్‌ఎఫ్ 8.5, ఫ్యాట్ 4.5 మేరకు వస్తే లీటరుకు రూ.30 పైబడి నిర్ణయించాల్సి ఉంది. కానీ లీటరుకు రూ.18 నుంచి రూ.24 వరకు మాత్రమే ఇస్తున్నాయి.

పుట్టగొడుగుల్లా డెయిరీలు..

ప్రైవేటు డెయిరీలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. 2002 ఆగస్టు 31న చంద్రబాబునాయుడు తన సొంత హెరిటేజ్ డెయిరీ అభివృద్ధి కోసం జిల్లాకు తలమానికంగా ఉన్న విజయా డెయిరీని నష్టాలను సాకుగా చూపి మూయించి వేశారు. పాడి రైతులను హెరిటేజ్ డెయిరీకి మళ్లించుకున్నారు. హెరిటేజ్‌తో పాటు మరికొన్ని ప్రైవేటు డెయిరీలు కూడా వెలిశాయి. ప్రైవేటు డెయిరీల దోపిడీ పెట్రేగిపోతుండడంతో పాడి పరిశ్రమ పూర్తిగా చితికిపోయే దుస్థితికి వచ్చింది. అలాంటి తరుణంలో 2004లో అధికారంలోకి వచ్చిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాడిరైతులను ఆదుకునేందుకు 2006లో జిల్లాలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో పాలశీతలీకరణ కేంద్రాలు(బీఎంసీయూ)లను ఏర్పాటు చేశారు. పాలకు గిట్టుబాటు ధర రావడంతో రైతులు మళ్లీ పాడిపరిశ్రమపై ఉత్సాహం చూపారు. అయితే 2014లో మరోమారు చంద్రబాబు అధికారంలోకి రాగానే పాడి రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ప్రైవేటు డెయిరీలు విచ్చలవిడిగా వ్యవహరిస్తుండడంతో పాడిరైతులు గిట్టుబాటు ధరలేక విలవిలలాడుతున్నారు.

ప్రభుత్వ సాయం నిల్



పాడి రైతులకు ప్రభుత్వం సాయం అందించడం లేదు. ప్రైవేటు డెయిరీలు నిలువు దోపిడీ చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పాడి పశువులను విక్రయించుకోవాల్సి వస్తోంది. ఎస్‌ఎన్‌ఎఫ్, ఫ్యాట్ సరి గా రాలేదని సాకు చూపి ఒక్కో కంతుకు ఒక్కో రేటు చొప్పున ఇస్తున్నారు.

- తులసి, పాడి రైతు, తుమ్మిందపాళ్యం, చిత్తూరు రూరల్ మండలం

రాజన్న బిడ్డ ఆదుకుంటాడని నమ్మకం..



లీటరు పాలకు కనీసం రూ.30 వస్తేనే గిట్టుబాటు అవుతుంది. కాని లీటరుకు రూ.22 కూడా రావడం లేదు. నష్టాలకు పాలను అమ్ముకోవాల్సి వస్తోంది. రాజన్న బిడ్డ జగన్ అధికారంలోకి వస్తే పాలకు రూ.4 ఇస్తామంటున్నాడు. ఆయన ఆదుకుంటాడని పూర్తి నమ్మకం ఉంది.

- గోవిందు మందడి, పాడిరైతు, పెరుమాళ్లపల్లె, యాదమరి మండలం

పాడిపై ఆశలు రేకెత్తాయి



పాడినే నమ్ముకున్న మేము పాలకు గిట్టుబాటు ధరలేక విలవిలాడుతున్నాం. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలకి వస్తే లీటరు పాలకు రూ.4 చొప్పున రాయితీ ఇస్తామనడంతో పాడి పరిశ్రమపై ఆశలు రేకెత్తుతున్నాయి. ఇక పాడి రైతుల బతుకులు మళ్లీ చిగురించనున్నాయి. మాకు చాలా సంతోషంగా ఉంది.

- నాగరాజు, పాడిరైతు, పుత్రమద్ది, ఐరాల మండలం

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,530
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,825

వెండి

హోల్‌సేల్ ధర (కిలో)	₹ 39,915
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.10

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:
ఉచిత గదులు–ఖాళీ లేవు
రూ.50 గదులు–ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
86	96	141	157

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 368.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 375.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం
గుంటూరు వాతావరణం
గరిష్టం కనిష్టం
29.8°/15.8°
30.4°/15.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505,
శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347, బాలసుందరం (రూరల్) - 9440939873,
కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



- నియోజకవర్గంలో 50 శాతం ల్యాబ్‌ల్లో పరికరాలు కరువు
- కళాశాల విద్యార్థుల్లో తగ్గుతున్న నైపుణ్యాలు
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రాక్టికల్ పరీక్షలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ముంచుకొస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన ఏర్పడలేదు. దీనికి కారణం నియోజకవర్గంలోని సగం కళాశాలల్లో ల్యాబ్‌లు లేవు. వీటిలో అవసరమైన రసాయన ద్రావణాలు, పరికరాలు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.



బొమ్మసముద్రం కళాశాలలో ల్యాబ్ దుస్థితి


ప్రయోగం లేదా..?

చిత్తూరు ఎడ్యుకేషన్:

విద్యాసంవత్సరం ప్రారంభం అయినప్పటి నుంచి విద్యార్థుల్లో ప్రయోగాలపై శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాలు పెంపొందించాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే ఇంటర్మీడియట్ విద్యార్థులు ఏడాది చివర్లో నిర్వహించే ప్రాక్టికల్స్‌లో ఉత్తమ మార్కులు సాధించగలరు. నిబంధనల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలకు ప్రయోగశాల ఉంటేనే వారికి అనుమతిని మంజూరు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలను పరిశీలిస్తే చాలా చోట్ల ప్రయోగశాలలు లేని దుస్థితి. ప్రభుత్వ కళాశాలల విషయానికొస్తే ప్రయోగశాలలు ఉన్నప్పటికీ అందులో అవసరమైన మేరకు పరికరాలు, రసాయనాలు లేవు. ప్రభుత్వం విడుదల చేసే అరకొర నిధులు సరిపోకపోవడం వల్ల పరికరాలు కొనుగోలు చేయలేకపోతున్నామని అధ్యాపకులు వాపోతున్నారు.

నియోజకవర్గం సమాచారం

ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	85
ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే విద్యార్థులు	3850
ల్యాబ్‌లు లేని కళాశాలలు	55
అరకొర పరికరాలున్న కళాశాలలు	30



ముంచుకొస్తున్న సమయం..

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది జరగాల్సిన ప్రాక్టికల్స్‌కు సమయం ముంచుకొస్తోంది. గత ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా ప్రాక్టికల్స్‌ను జంబ్లింగ్ పద్ధతిలో నిర్వహిస్తామని ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రయోగాల పట్ల ఇంత వరకు పట్టు సాధించని పరిస్థితి. ప్రాక్టికల్స్ జరిగే సమయంలో పలుకుబడి, డబ్బు ఉన్న విద్యార్థులు మంచి మార్కులతో ఏటా బయటపడుతున్నారు. పేద విద్యార్థులు నష్టపోవడమే కాకుండా, పబ్లిక్ పరీక్షల మార్కుల్లో వెనుకబడిపోతున్నారు. మొదట నుంచి ప్రాక్టికల్స్ పై విద్యార్థులకు సరైన శిక్షణ ఇవ్వకుండా జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షలు జరపడం సరైన పద్ధతి కాదని విద్యావేత్తలు, విద్యార్థి సంఘం నేతలు మండిపడుతున్నారు.

ఇప్పటి వరకు కన్నెత్తి చూడని అధికారులు

కళాశాలల్లో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారా..? లేదా ? అని ఇంతవరకు ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి. దీంతో నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన ప్రాక్టికల్ తరగతుల షెడ్యూల్‌ను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో అనుసరించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాలలను పరిశీలిస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

పరికరాలే లేవు

ప్రైవేట్ కళాశాలల్లో చాలా వరకు ప్రయోగ పరికరాలు, ల్యాబ్‌లు అసలు కనిపించడం లేదు. ప్రతి సంవత్సరం ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అదనపు ఫీజు గుంజుతున్నారే గానీ వారికి ప్రయోగాలపై శిక్షణ ఇవ్వడం లేదు. ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు ముడుపులకు ఆశపడి ప్రైవేట్, కళాశాలలను తనిఖీ చేయడం లేదు.

– *ధరణీష్‌రెడ్డి, విద్యార్థిసంఘం నాయకుడు*

రూ.47 లక్షలతో ఎలిఫెంట్ ట్రెంచ్



మాధవరావు

చిత్తూరు కార్పొరేషన్: పశ్చిమ అటవీ రేంజ్ పరిధిలో రూ.47 లక్షలతో ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్ నిర్మిస్తున్నట్లు ఎఫ్ఆర్వో మాధవరావు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. బంగారుపాళ్యం, బలిజపల్లె, తుంబకుప్పం, తుంబపాళ్యం ప్రాంతాల్లో ఏనుగుల నుంచి రక్షణ కోసం మొత్తం 20 కిలోమీటర్లు ట్రెంచ్ నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. కోడిగుంట, ఐరాల, వేపనపల్లె ప్రాంతాల్లో నర్సరీల్లో ఐదు లక్షల మొక్కల పెంపకం చేపట్టామన్నారు. రేంజ్‌లో 20 హెక్టార్ల ఫారెస్టు పరిధిలో 22 వేల మొక్కలు నాటామన్నారు. కొండ ప్రాంతాలను సుందరంగా అలంకరించడానికి పూలమొక్కలు నాటినట్లు వెల్లడించారు. రేంజ్‌లో ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఫారెస్టు ప్రాంతాల్లో నిత్యం నిఘా ఏర్పాటు చేశామన్నారు. అటవీప్రాంతంలో మొక్కలు నాటి పచ్చదనం కోసం కృషి చేస్తున్నామని వివరించారు.

సర్వశిక్షా అభియాన్‌లో బదిలీలు

చిత్తూరు ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు సీనియర్ క్లర్క్‌లను ఆ శాఖ ఇంచార్జి పీఓ పాండురంగస్వామి బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సీనియర్ క్లర్కు మధును పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలకు, ఆ పాఠశాలలో పనిచేస్తున్న ప్రేమ కుమారి ని సర్వశిక్షాఅభియాన్ కార్యాలయానికి మార్పు చేశారు. అలాగే అకౌంటెంట్ గా పనిచేస్తున్న సల్లార్ ఖాన్‌ను డీఈఓ కార్యాలయానికి మార్చారు. ఆయన స్థానంలో సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావుకు అకౌంటెంట్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు.

ఆర్టీసీ కార్మికుల హర్షం

చిత్తూరు రూరల్: ఆర్టీసీ–1 డిపోలోని వైఎస్సార్ మజ్దూర్ యూనియన్ నాయకులు శని వారం సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీపై హర్షం వ్యక్తం చేశారు. కేఆర్ ప్రసాద్, బీఎల్ రెడ్డి, ఎం.ఎం.ఎస్ రెడ్డి, పీహెచ్ రెడ్డి పాల్గొన్నారు.

దారపోయినవి

శ్రీమతి వి.మంజుల, భర్త యం.విజయకుమార్, డి.నెం.1-147ఎ, దామరపాకం గ్రామం, నగరి మండలం, చిత్తూరు జిల్లాకు చెందిన నేను, నాకు సంబంధించి నగరిటౌన్, 10వ వార్డు, ఎస్.జి.పి. నగర్, ప్లాట్ నెం.87రు గల పత్రం తేది 05.02 2001 నగరి సబ్‌రిజిస్ట్రారుచే జారీచేయ బడిన మూలాధార పత్రము(రిజిస్టరు విక్రయపత్రము నెం.114/2001) తేది 05.2.2017న ఉదయం 11గంటలకు చిత్తూరు ఆర్‌టిసి కొత్తబస్టాండ్‌వద్ద ప్రయాణ సమయంలో పోగొట్టుకున్నాను. సదరు పత్రము ఎవ్వరికైనా దొరికినయెడల పై కనిన అడ్రస్సుకు చేర్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

సం॥ వి.మంజుల

ప్రసంగాలు సరే..పరిష్కారమేది?

- ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైన జన్మభూమి కార్యక్రమాలు
- సమస్యలపై నిలదీస్తున్న ప్రజలు

సాక్షి నెట్‌వర్క్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్దేశించిన జన్మభూమి కార్యక్రమం అధికార పార్టీ నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితమవుతోంది. సమస్యలపై ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా వాటి గురించి పట్టించుకోకుండా నాయకులు గొప్పలు చెప్పుకుంటుండటంపై ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ప్రసంగాలు సరే.. పరిష్కారం మాటేమిటని ప్రశ్నిస్తున్నారు.

- తమ ప్రాంతంలో అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదంటూ చిత్తూరు 27వ వార్డు ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. రేషన్‌కార్డు కావాలని వందల సంఖ్యలో అర్జీలు ఇచ్చుకుంటే కేవలం 4 కార్డులు మాత్రమే వచ్చాయంటూ ధర్నాకు దిగారు. వారికి స్థానిక కార్పొరేటర్ ఇందు తండ్రి మద్దతు తెలిపారు. డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం అక్కడకు చేరుకుని దరఖాస్తుదారులందరికీ కార్డులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో జనం శాంతించారు.
- యాదమరి మండలం 14 కండ్రిగ ముస్లింవాడ, 184 గొల్లపల్లె, 12 కమ్మపల్లె పంచాయతీల్లోని జన్మభూమి కార్యక్రమాల్లో మహిళలు ఎమ్మెల్సీ సునీతపై తిరగబడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలందరికీ ఇళ్లు, పింఛన్లు ఇస్తున్నారని చెప్పగానే ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఎక్కడ ఇస్తున్నారు.. మూడేళ్లుగా అర్జీలు ఇస్తున్నాం. ఇంతవరకు ఒక్కరికీ ఇల్లు కాని.. పింఛన్ కాని రాలేదని మండిపడ్డారు. ఆరు నెలల్లో అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు ఇస్తామని చెప్పడంతో కాస్త శాంతించారు.
- శాంతిపురం మండలం సొన్నేగానిపల్లి గ్రామ సభలో ఎన్టీఆర్ గృహాలను అనర్హులకు కేటాయించడంపై రచ్చ రచ్చ జరిగింది. మంజూరైన 18 మందిలో ఐదుగురు మాత్రమే అర్హులని స్థానికులు చెప్పడంతో అధికారులు ఖంగుతిన్నారు. బెంగళూరులో స్థిరపడిన వారికి, రెండంతస్తుల మేడలున్న వారికి ఇండ్లు ఇచ్చారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు, వారి బంధువులకే ఇండ్లు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీలో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుల ఊకదంపుడు ప్రసంగాన్ని సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అడ్డుకున్నారు. సమస్యల గురించి పట్టించుకోకుండా ప్రసంగాలు ఎందుకని అనడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.
- సోమల మండలం నెల్లిమంద జన్మభూమి గ్రామసభలో సమస్యలపై ప్రశ్నించినందుకు వరగానిపల్లెకు చెందిన బాబురావుపై నాయకులు దాడికి పాల్పడ్డారు. నెల్లిమంద ప్రాథమికోన్నత పాఠశాల వద్ద సర్పంచ్ హరిప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగం వివరాలు తెలియజేయాలని బాబురావు ప్రశ్నించగా అధికార పార్టీ నాయకులు దాడి చేశారు.
- నగరి మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పం, కేవీపీఆర్ పేటల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాన్ని కౌన్సిలర్లు భూపాలన్, రాజలింగం బహిష్కరించారు. నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం లేదని, జన్మభూమి కార్యక్రమాలు టీడీపీ సమావేశాల్లా జరుగుతున్నాయని, అందుకే జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించామని వారు తెలిపారు.



రామసముద్రం మాలేనత్తం గ్రామంలో బొమ్మనచెరువు శ్రీరాములుతో వాగ్వాదం చేస్తున్న స్థానికులు

జగన్‌కు వైఎస్సార్ మజ్దూర్ యూనియన్ నేతల కృతజ్ఞతలు



కల్లూరులో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన జయరామిరెడ్డి

పుంగనూరు: అధికారంలోకి రాగానే ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, విపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంపై వైఎస్సార్ మజ్దూర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జయరామిరెడ్డి, యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కల్లూరులో జగన్‌మోహన్‌రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వారు కలిశారు. జగన్‌మోహన్‌రెడ్డిని శాలువతో సత్కరించి, బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే కార్మికులు జీవితాంతం రుణపడి ఉంటారని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జయరామిరెడ్డి సలహా మేరకే జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రకటన చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, మదనపల్లె 2 డిపో కార్యదర్శి కరీముల్లా, వన్‌డిపో కార్యదర్శి రామకృష్ణ, సీఆర్‌చంద్ర, అన్వర్, సీఎం బాషా, రత్నం, కృపాకర్ పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు స్వాగతం



సీఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎంపీ, అధికార బృందం

రేణిగుంట: ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో శనివారం ఘనస్వాగతం లభించింది. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12గంటలకు ఆయన ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న, చిత్తూరు ఎంపీ డాక్టర్ శివప్రసాద్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరికిరణ్, జిల్లా జాయింట్ కలెక్టర్ గిరీషా, తిరుపతి సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ హెచ్.పుల్లా ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లా జన్మభూమి కార్యక్రమానికి బయలుదేరివెళ్లారు.

జన్మభూమి పరిష్కారాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

చిత్తూరు కార్పొరేషన్: ఇప్పటివరకు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎన్ని వినతులు వచ్చాయి. వాటిలో ఎన్ని పరిష్కరించారో తెలియజేస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు హరినాథరావు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో రాజకీయ నాయకుల పెత్తనమెందుకని ప్రశ్నించారు. అధికారుల కంటే స్థానిక టీడీపీ నాయకులు ఎక్కువగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో 13వేల ప్రాథమిక పాఠశాలలను మూసివేసి, 2వేల టీచర్, 6 వేల అధ్యాపక పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్రాన్ని అక్షరాంధ్రగా మారుస్తానని సీఎం ప్రకటించడం హాస్యాస్పదమని విమర్శించారు. వసతిగృహాల్లో మౌలిక వసతులు లేవన్నారు. సబ్‌ప్లాన్ నిధులతో చేపట్టిన అభివృద్ధి వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీడీపీ పాలనలో ఇసుకమాఫియా పెరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి రామానాయుడు మాట్లాడుతూ ఫిబ్రవరి 17 నుంచి 19వ తేదీ వరకు చిత్తూరులో పార్టీ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి నాగరాజన్, నాయకులు మణి, గోపినాథ్ పాల్గొన్నారు.

తల్లి హత్య కేసులో కొడుకు అరెస్టు



నిందితుడితో పోలీసులు

వి.కోట: తల్లి హత్య కేసులో కొడుకును అరెస్టు చేసినట్టు డీఎస్పీ చౌడేశ్వరి, సీఐ రాజశేఖర్ తెలిపారు. వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ వి.కోట మండలం కొంగాటం పంచాయతీ శివునికుప్పంలో ఈ నెల 1వ తేదీ రాత్రి బేబమ్మను ఆమె పెద్ద కొడుకు సుబ్రమణ్యం మద్యం మత్తులో హత్యచేశాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ క్రమంలో పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసినట్టు చెప్పారు. విచారణలో భూమి కౌలు డబ్బులు రూ.10 వేల కోసం తల్లితో గొడవ పెట్టుకుని హత్య చేసినట్టు సుబ్రమణ్యం అంగీకరించాడని తెలిపారు.

సాహితీపురస్కారాలకు రచనలు ఆహ్వానం

చిత్తూరు కల్చరల్: కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కారాలకు రచనలను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి సలీం తెలిపారు. ఛందోబద్ధ కవిత్వం, నవల ప్రక్రియ, కథానిక సంపుటి, ఆధునిక కవిత్వాలు పుస్తకరూపంలో 2017 సంవత్సరంలో ముద్రించి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ప్రక్రియకు నాలుగు బహుమతులు ఉంటాయని, వివరాలకు రామలక్ష్మీ నర్సింగ్ హోమ్, సుందరయ్య వీధి, చిత్తూరు, లేదా 9989389406 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

భవిష్యత్‌కు 'పరీక్ష'



'2016లో అడ్మిషన్లు పొందాం. ఏడాది పూర్తయినా ఇంతవరకు వార్షిక పరీక్షలు నిర్వహించలేదన్నా' అంటూ పలువురు డీఎడ్ విద్యార్థినులు వాపోయారు. శనివారం వారు పాదయాత్రలో పాల్గొని తమ సమస్యలను జననేత దృష్టికి తెచ్చారు. డీఎడ్ మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల రాబోయే ఉపాధ్యాయ నోటిఫికేషన్‌లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేకపోతున్నామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. ట్యూషన్ ఫీజు రూ.25,000 ఉండగా.. ప్రభుత్వం రూ.11వేలు మాత్రమే ఇస్తోందని చెప్పారు. జననేత స్పందిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

– సాక్షి, చిత్తూరు

పింఛన్ ఇవ్వడం లేదు



నాలుగు సంవత్సరాల క్రితం వికలాంగ పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా.. అప్పటి నుంచి పదుల సార్లు దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నా.. చెప్పులరిగేలా తిరుగుతున్నా.. అయినా ఏ ఒక్కరూ కరుణించడంలేదన్నా' అంటూ సదుం మండలం గొల్లవాండ్లపల్లెకు చెందిన సుదేష్ణ వాపోయారు. పింఛను వచ్చేలా న్యాయం చేయాలని జననేతను అభ్యర్థించారు. జగన్‌మోహన్‌రెడ్డి స్పందిస్తూ మనందరి ప్రభుత్వం వచ్చిన వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించి పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.

– సాక్షి, చిత్తూరు

యువతను నిలువునా ముంచేశారు



రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువతను టీడీపీ ప్రభుత్వం నిట్టనిలువునా ముంచేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. పులిచెర్ల వద్ద యువజన విభాగం నేతలు కేతం జయచంద్రారెడ్డి, నరేంద్ర, దినేష్ రాయల్‌తో కలిసి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్లకార్డులు పట్టుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ప్రజాసంకల్పయాత్రలో పాల్గొన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న చంద్రబాబు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎన్ని ఇళ్లలో ఉపాధి వెలుగులు నింపారో చూపించాలన్నారు. నిరుద్యోగ భృత్తి ఇస్తామని చెప్పి.. ఇప్పుడు మొహం చాటేశారన్నారు. ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని చెప్పడం బాబు రెండు నాల్కల విధానానికి నిదర్శమన్నారు.

చిత్తూరు అర్బన్

మద్దతు కావాలన్నా

'గత ఎన్నికలప్పుడు చంద్రబాబు మమ్మల్ని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిపై నోరు మెదపడం లేదు. మాకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 27న సమ్మెలోకి వెళ్తున్నాం. దీనికి వైఎస్సార్‌సీపీ మద్దతు ఇవ్వాలన్నా' అంటూ పలువురు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ, విద్యుత్, కాంట్రాక్టు లెక్చరర్ల కష్టాలు తప్పకుండా తీర్చుతామని వారికి జననేత హామీ ఇచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ప్రజా సంకల్ప యాత్ర

ఇన్‌షా అల్లా.. గుండెల్లో నిలువెల్లా..

- ముస్లింలకు ఎంత చేసినా తక్కువే
- 4 శాతం సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తాం
- మైనారిటీల సదస్సులో వైఎస్ జగన్ వరాలు
- పాడి రైతులు, బీడీ, చింతపండు కార్మికులతో ముఖాముఖి



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఖురాన్‌ను బహుకరిస్తున్న ముస్లిం నేతలు

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

''రాష్ట్రంలో ముస్లిం సోదరుల కోసం ఎంత చేసినా తక్కువే. అందుకే మనందరి ప్రభుత్వం వచ్చాక ముస్లింల కోసం 4శాతం సబ్‌ప్లాన్‌ను అమలుచేయాలని సంకల్పించాం'' అని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కల్లూరులో శనివారం నిర్వహించిన మైనారిటీల ఆత్మీయ సదస్సులో ముస్లింల ప్రయోజనాల కోసం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టనున్న పథకాలను స్వయంగా విన్న మైనారిటీలు హర్షాతిరేకాలను వ్యక్తంచేశారు. వడ్డీ లేని ఇస్లామిక్ బ్యాంకు పెడతానని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రస్తావన రాగానే 'బ్యాంకు సంగతి సరే, మరుగుదొడ్డి కూడా లేదు సార్' అన్న సమాధానం ఎదురైంది. ముస్లింలను విద్యపరంగా ప్రోత్సహించేందుకు కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య అందిస్తానన్న విషయం ఏమైందని జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించగానే 'కేజీ లేదు.. కాల్ కేజీ లేదు' అని బదులిచ్చారు. ముస్లింలపై ఎంతో ప్రేముందని చెప్పే చంద్రబాబు తీరు సరికాదనీ, రెండు బిస్కెట్లు, మూడు చాక్లెట్లు, నాలుగు ఇస్త్రీపెట్టెలు ఇస్తే ప్రేమున్నట్లు కాదని, నిజమైన ప్రేమ ఎలా ఉంటుందో తాను చూపిస్తానన్నారు.

శనివారం పాదయాత్ర సాగిందిలా..

ప్రజా సంకల్పయాత్రలో భాగంగా శనివారం ఉదయం 8.30 గంటలకు గాండ్లవారిపల్లెలో పాదయాత్ర మొదలైంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బసనుంచి బయటకు రాగానే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి మాట్లాడారు. అనంతరం శ్రీనివాసపురం మీదుగా కల్లూరు వైపు యాత్ర ప్రారంభించారు. శ్రీనివాసపురం చేరుకోగానే ఎదురొచ్చిన మహిళలను ఆప్యాయంగా పలకరించారు. పక్కనే ఉన్న పాడి రైతులను కలిసి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. అనంతరం చల్లావారిపాలెం దగ్గర బీడీ, చింతపండు కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. శ్రమకు తగ్గ కూలీ లభించడం లేదనీ, పీఎఫ్, ప్రత్యేక హెల్త్‌కార్డుల జారీ, పింఛన్లు ఇప్పించాలని మహిళా కార్మికులు విన్నవించారు. అనంతరం కల్లూరులో జరిగిన మైనారిటీల ఆత్మీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా, కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా, పార్టీ సీనియర్ నేత రెహమాన్ తదితరులు ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ ఏకమై వైఎస్సార్‌సీపీని గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు వేణుంబాక విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తిరుపతి ఎంపీ వెలగపూడి వరప్రసాద్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హాఫీ అహ్మద్ ఖాద్రి, ఏఎం రఫీ, ఖాజా తదితర ముస్లిం నేతలు పాల్గొన్న సదస్సు విజయవంతమైంది. తిరుపతి నుంచి వచ్చిన ముస్లిం మహిలు అజీజున్నిసా, జమీన్ హుస్సేన్, షమీలా తదితరులు 50 మంది జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

పాదయాత్రలో పాల్గొన్న నేతలు వీరే..

శనివారం నాటి పాదయాత్రలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్, జిల్లా పార్టీ నాయకులు పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి, విరూపాక్షి జయచంద్రారెడ్డి, షేక్ ఇమాం, చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి, ఆదికేశవులు రెడ్డి, నారమల్లి పద్మజ, గజ్జల లక్ష్మీరెడ్డి, శైలజ, జయచంద్రారెడ్డి, కల్లూరు ఎంపీపీ మురళి, కట్టా గోపి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుకు అండగా ఉంటా

ప్రజా సంకల్పయాత్రలో పాడిరైతుకు జననేత జగన్ భరోసా



శ్రీనివాసపురంలో జగన్‌మోహన్‌రెడ్డికి తమ కష్టాలు తెలియజేస్తున్న పాడిరైతు

సాక్షి, చిత్తూరు : 'పాడి రైతుకు అండగా ఉంటాం, లీటరుకు రూ.4 రాయితీ ఇస్తాం' అని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా శనివారం పులిచర్ల మండలం శ్రీనివాసపురంలో పాడిరైతు శ్రీనివాసులుతో మాట్లాడారు. పాల ఉత్పత్తి, దాణా ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జననేత, రైతు మధ్య జరిగిన సంభాషణ ఇలా..

జగన్ : అన్నా.. లీటర్ పాల ధర ఎంత?.. ఆవు ధర ఎంత?

రైతు : లీటరు పాలకు రూ.22 ఇస్తున్నారయ్యా. ఆవు ధర సుమారు రూ.70 వేలు.

జగన్: పూటకు ఎన్ని లీటర్లు ఇస్తుందన్నా?

రైతు : నాలుగు లీటర్లు ఇస్తుంది సార్. రోజుకు 8 లీటర్లు. రోజు వారీ సంపాదన అటుఇటుగా రూ.200.

జగన్ : ఆవుకు రోజువారీ దాణా ఖర్చెంత?

రైతు : రోజుకు రెండు కిలోల తవుడు, ఫీడ్, పిండి, గడ్డి, లేబర్ ఖర్చులు కలిపి రూ.150 వరకు అవుతుంది. గడ్డి ఒక్కోలోడు రూ.15 వేలు. 4 నెలలు వస్తుంది. లేబర్ ఖర్చు.. ఇతరత్రాలు కలిపితే డెయిరీలు ఇచ్చే రూ.22తో ఏం మిగలడం లేదు.

జగన్ : హెరిటేజ్ వాళ్లు ఎంతకు తీసుకుంటున్నారు?

రైతు : లీటరు రూ.22. చంద్రబాబు నాయుడు అయినా వేరే ఇతర ప్రైవేటు డెయిరీలైనా ఇంతేనన్నా.

జగన్ : పాడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే లీటరుకు రూ.4 రాయితీ ప్రకటించాం. ఇది ఉపయోగపడుతుందా?

రైతు : దీనివల్ల పాడి రైతులకు చాలా ఉపయోగం సార్. బాగుంటుంది.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పలమనేరు మాజీ ఎమ్మెల్యే టీసీ రాజన్ కుమారుడు టీసీ బాబు, కాబ్బల్లి రవీంద్రారెడ్డి శనివారం స్థానిక నాయకులు ఆకుల గజేంద్ర ఆధ్వర్యంలో కల్లూరు సమీపంలోని పాదయాత్ర శిబిరం వద్ద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువా వేసి జననేత పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి మళ్లీ పునరావృతమవ్వాలంటే అది ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని, అందుకే తాము పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. పలమనేరు నాయకులు ఆకుల గజేంద్ర, రత్నారెడ్డి మాట్లాడుతూ మంత్రి అమరనాథరెడ్డిపై నెలకొన్న వ్యతిరేకతతో మరికొందరు పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

– పలమనేరు

అంతా మోసం సార్

'సార్.. టీడీపీ ప్రభుత్వం అంతా మోసం చేస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కరికీ రూ.2 లక్షల రుణం మంజూరు చేస్తామని చెప్పి చేతులెత్తేశారు. రుణాల కోసం ఫెడరేషన్ కూడా ఏర్పాటు చేసుకున్నాం.. ఇలాంటి సమయంలో బడ్జెట్ లేదని ప్రభుత్వం దాటవేస్తోంది' అంటూ కుమ్మరశాలివాహన సంఘం నాయకులు వాపోయారు. కల్లూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలు తెలియజేశారు. మనందరి ప్రభుత్వం వచ్చిన తర్వాత కచ్చితంగా కుమ్మరులకు న్యాయం చేస్తామని జననేత వారికి హామీ ఇచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ప్రజా సంకల్ప యాత్ర

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

రుణపడి ఉంటాం



మహానేత వైఎస్సార్ హయాంలో రుణమాఫీ అయ్యినందుకు కృతజ్ఞతగా జననేతకు స్వీటు తినిపిస్తున్న దంపతులు

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

Praja Sankalpa Yaatra



• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన



సంకల్పానికి సలాం

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..





...ు చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్చాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్చాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటీజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకముందు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.



VEHICLE FOR SALE

■ Murali Cars:I 20-13,11,Swift-13,11,10, 09,DIZAIR-10,Vista-12,11,10, EECO-12, 11, ALTO-08,Boloro-12, Indigo CS-09,08,Maruti 800-08,05. 0877-2239079, 9849244563. [T-0890828]

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]



COACHING

■ SSC, RRB, Bank ఎగ్జామ్స్‌కు కోచింగ్ క్లాసు లుప్రారంభం 08.01.18 100% సక్సెస్, మెటీరియల్ సదుపాయం, పూర్ణసాయి కోచింగ్, సింధు ఫాస్ట్‌ఫుడ్ ప్రక్కసందు,భవానినగర్,తిరుపతి, 9399919861. [T-0890576]

DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9032030124,125, [T-2600]



BUILDING & CONSTRUCTIONS

■సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్, ఇండ్యుజువల్ డూప్లెక్స్‌హౌసెస్,కమర్షియల్ బిల్డింగ్స్ మెటీరియల్ తో వాస్తు ప్రకారం నిర్మించి ఇవ్వబడును. ఉదయగిరి బిల్డర్స్ & ప్లానర్స్, తిరుపతి, 94938 59332. [T-2596]

FLAT FOR SALE

■ తిరుపతి, పద్మావతిపురం నందు ఉత్తరం ముఖం 1st Floor, 3BHK Flat అమ్మకానికి కలదు. సంప్రదించండి సెల్ : 94928 60633. [T-976]

■ తిరుపతి విద్యానగర్ భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా 3rd Floor తూర్పు ముఖంగల 2BHK(1425 Sft)Flat అమ్మకానికి కలదు. సెల్ : 94928 60633. [T-976]

FOR SALE

■134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

HOUSE FOR SALE

■ తిరుపతి,అశోక్‌నగర్ నందు 52అం. లు గల దక్షిణ ముఖం ఇల్లు అమ్మ బడును. డో.నెం.18-2-123,Opp. అశోక్ అపార్ట్‌మెంట్. 9394750101, 9666258482 [T-6977]

PLOT FOR SALE

■ చెన్నై-తిరుపతి NHలోని పుత్తూరు పట్టణంలో అమరావతి నగర్ (గేటెడ్ కమ్యూనిటీ) లేఅవుట్‌లో కేవలం రూ.4 లక్షలకే 25x50= 1250 Sft ప్లాట్లు అమ్మబడును. వెంటనే ఇల్లు కట్టుకొనుటకు / ఇన్వెస్టర్లకు మంచి అవకాశం. ✆ 8885805252. [T-0890632]

■ తిరుపతి బస్టాండ్/ రైల్వేస్టేషన్ నుండి 4 కి.మీ దూరంలో తుడ ఫైనల్ అప్రూవల్ ప్లాట్లు చుట్టూ ఇండ్ల మధ్య అందరికీ అందుబాటు ధరలకే అమ్మకానికి కలవు. ఇల్లు కట్టుకొనుటకు / ఇన్వెస్టర్లకు సువర్ణావకాశం. 7207250099. [T-0890631]

■ చిత్తూరు నగరం అప్రూవ్డ్ & Nonఅప్రూవ్డ్ ప్లాట్లు మరియు 1 ఎకరం నుండి 10 ఎకరముల వరకు బస్టాండుకి 2 కి.మీ లోపల అమ్మకంనకు కలవు. ✆ 9030247061. [T-0890791]

■ గిరింపేట పగడమానువీధి ప్రక్కన కెప్టెన్ వీధిలో20x30=600చ.అ.ల ప్లాటు& 20x40 =800 చ.అ.ల తూర్పు ముఖం ప్లాటు అమ్మకమునకు కలదు. ✆ 9121733622. [T-0941578]

■ చిత్తూరు రామ్‌నగర్ కాలనీ విస్‌డమ్ స్కూల్ సమీపమున 30x40=1200 చ.అ.ల తూర్పు ముఖం ప్లాటు అమ్మకమునకు కలదు. ✆ 6300031172. [T-0941577]

a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

ఫ్లెమింగో – జిరాఫీ – Snowfall

ఎందరో మహానుభావులు..



- ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం
- వాగ్గేయకార చక్రవర్తికి సంకీర్తనల స్వర నీరాజనం

మహతిలో ఎస్వీ మ్యూజిక్ కళాశాల బృందం వాయిద్య కచేరీ

తిరుపతి కల్చరల్: సద్గురు శ్రీత్యాగరాజస్వామికి టీటీడీ ఆధ్వర్యంలో సంకీర్తనల స్వర నీరాజనం అందించి ఘన నివాళులర్పించారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం ఉదయం 8 నుంచి రాత్రి 9.30 గంటల వరకు త్యాగరాజస్వామి 171 ఆరాధనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వర పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో సంగీత విద్వాంసులు, జాతీయ, అంతర్జాతీయ కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీసీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీరామచంద్రుని ఉత్సవర్ల సమక్షంలో పంచరత్న కృతులు, ఉత్సవ సంప్రదాయ, దివ్యనామ సంకీర్తలను 108 మంది కళాకారులు బృందగానం చేసి ఆహుతులను సంగీత సాగరంలో ముంచెత్తారు. ఉదయం 8 గంటలకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలోని శ్రీత్యాగరాజస్వామివారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన పంచలోహ విగ్రహంతో నగర సంకీర్తనగా, మేళతాళాలతో మహతి సభామందిరానికి తీసుకు వచ్చారు. అక్కడ ఆస్థానం, వేదపారాయణం చేపట్టారు. అనంతరం త్యాగరాజస్వామి కీర్తనలను బృంద వాయిద్యాలతో కచేరీలు నిర్వహించారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల హరికథ విభాగాధిపతి సింహాచల శాస్త్రి బృందంచే 'శ్రీత్యాగరాజ యోగ వైభవం' హరికథ గానం ఆకట్టుకుంది. టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎస్.పద్మావతి, కళాశాల అధ్యాపకులు మృదంగం సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు, పురప్రజలు పాల్గొన్నారు.

హస్తకళలు సంస్కృతికి చిహ్నాలు

- శిల్పారామం ప్రత్యేకాధికారి జయరాజ్
- గాంధీ శిల్ప బజార్ మేళా ప్రారంభం





స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి
(ఇన్‌సెట్) మాట్లాడుతున్న శిల్పారామం అధికారి జయరాజ్

తిరుచానూరు: ప్రాచీన సంస్కృతికి చిహ్నాలైన హస్తకళలు అంతరించిపోకుండా భావితరాలకు చేరవేసే వారధిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శిల్పారామం ప్రత్యేకాధికారి బి.జయరాజ్ తెలిపారు. శనివారం తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సహకారంతో గాంధీ శిల్ప బజారు మేళాను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పది రోజుల పాటు జరిగే ఈ మేళాలో 20 రాష్ట్రాల హస్తకళాకారులు తమ ఉత్పత్తులను 100స్టాళ్లలో ప్రదర్శించడంతో పాటు విక్రయిస్తారని తెలిపారు. కొయ్య బొమ్మలు, చేనేత వస్త్రాలు, టెర్రకోట, డ్రెస్ మెటీరియల్స్, జూకి నగలు వంటివి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఏడీ డీవీ.శ్రీనాథ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల కళాఖండాలు ఒకే చోట లభ్యమయ్యే ఈ వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాని కోరారు. అంతకు ముందు శిల్పారామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హస్తకళల ప్రదర్శనశాల(మ్యూజియం)ను వారు ప్రారంభించారు. మేళా సందర్భంగా బెంగళూరుకు చెందిన రేణుకా బృందం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. పర్యాటకశాఖ జిల్లా అధికారి డీవీ.చంద్రమౌళిరెడ్డి, శిల్పారామం లైజనింగ్ ఆఫీసర్ శివరామకృష్ణ, పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే



విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఐజీ కాంతారావును సత్కరిస్తున్న మోహన్‌బాబు

చంద్రగిరి: మండలంలోని శ్రీసాయినాథనగర్‌లో ఉన్న శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల్లో శనివారం 25వ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథిగా టాస్క్‌ఫోర్స్ ఐజీ మాగంటి కాంతారావు, ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ మోహన్‌బాబు విచ్చేశారు. ఐజీ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఒక చదువుకే పరిమితమవుతూ, చదువులోనే పోటీ పడుతున్నారన్నారు. క్రీడల్లో కూడా రాణిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవచ్చన్నారు. శ్రీవిద్యానికేతన్‌లో చక్కటి మైదానంలో క్రీడలను ప్రోత్సహిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. మోహన్‌బాబు మాట్లాడుతూ విద్యానికేతన్‌లో విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తున్నామని, రానున్న రోజుల్లో మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం ఐజీ కాంతారావును ఘనంగా సత్కరించారు. క్రీడాపోటీల విజేతలకు పతకాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన తాండవకేళి ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేకాధికారి గోపాల్‌రావు, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, డైరెక్టర్ భగవానులు, ఫైనాన్స్ డైరెక్టర్ రవిశేఖర్, సుదర్శన్ కుమార్, తులసి నాయుడు, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.





www.sakshi.com
సాక్షి తిరుపతి సిటీ
ఆదివారం 7-1-2018



ఆరు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమలలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. సాయంత్రం 6గంటల వరకు 51,251 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 22 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 6 గంటలు, టైంస్లాట్‌లోని కాలిబాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. హుండీ కానుకలు రూ.2.08 కోట్లు అందాయి.





భర్తీకి నోటిఫికేషన్లు

- అధ్యాపక నియామకాల చుట్టూ చిక్కుముడులు
- అనుమతించిన పోస్టులకంటే తక్కువే
- ఆశావహులకు శాపంగా రేషనలైజేషన్
- గందరగోళంలో అభ్యర్థులు

ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టడంపై నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలపై యూనివర్సిటీలు నీళ్లు చల్లుతున్నాయి. రేషనలైజేషన్ పేరుతో పోస్టులను రద్దు చేయడం, వేరే విభాగాలకు బదిలీ చేయడంతో ఆయా విభాగాల్లో పోస్టులు ఆశిస్తున్న వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం అనుమతించిన పోస్టుల సంఖ్యను తగ్గించి యూనివర్సిటీలు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నాయి. దీంతో అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

యూనివర్సిటీక్యాంపస్:

సుదీర్ఘ విరామనంతరం చేపడుతున్న అధ్యాపక నియామక ప్రక్రియ అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తోంది. యూనివర్సిటీలు ప్రభుత్వం అనుమతించిన పోస్టుల కన్నా తక్కువ సంఖ్యలో పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నాయి. ఇది రోస్టర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎస్వీయూలో చివరి సారిగా 2007లో అధ్యాపక పోస్టులను భర్తీ చేశారు. 12 ఏళ్లుగా నియామకాల్లేవు. సుమారు 350 పోస్టుల వరకు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం మొదటి విడతలో 151, రెండవ విడతలో 50 పోస్టుల భర్తీకీ అనుమతించింది. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీలో చివరి సారిగా 2012లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేశారు. ఈ పోస్టులు కూడా చాలా తక్కువ సంఖ్యలో

▶ మిగతా IIలో

ఎస్వీయూలో..

ఎస్వీయూలో 6 ప్రొఫెసర్ పోస్టులకు, 6 అసోసియేట్ పోస్టులకు,125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. వాస్తవానికి 8 ప్రొఫెసర్, 17 అసోసియేట్, 126 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అనుమతి ఉంది. నోటిఫికేషన్‌లో పోస్టులకు కోతవేయడం, రెండు నోటిఫికేషన్‌లుగా విడుదల చేయడం వల్ల రోస్టర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ద్రవిడ యూనివర్సిటీ 9 అసిస్టెంట్ ప్రొఫెసర్, 4 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. వాస్తవానికి ప్రభుత్వం 11 అసిస్టెంట్, 4 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది.

శ్రీవారి ట్రస్టులకు రూ.39 లక్షలు విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు శనివారం రూ.39 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ.18 లక్షలు, గో సంరక్షణ ట్రస్టుకు రూ.11 లక్షలు, విద్యాదానం ట్రస్టుకు 10 లక్షలు ఇచ్చారు. భక్తులు డీడీలు స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

ఆర్టీసీలో టైం స్లాట్ కౌంటర్‌కు స్థల పరిశీలన

తిరుపతి సిటీ: శ్రీవారి సర్వదర్శనం భక్తులకు టైం స్లాట్ కౌంటర్లను ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ బస్టాండులో తిరుపతి జేఈఓ పోలా భాస్కర్, ఆర్టీసీ అధికారులు శనివారం స్థల పరిశీలన జరిపారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్, టీటీడీ సముదాయాలు, ఆలయాల ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న కౌంటర్ల కోసం స్థల పరిశీలన ప్రారంభించారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని ఈయూ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, ప్రకాష్‌లు జేఈఓకు విన్నవించారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తానని జేఈఓ హామీ ఇచ్చారు. ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం ఎం. భాస్కర్‌రెడ్డి, తిరుపతి డిపో మేనేజర్ విశ్వనాథ్, టీటీడీ సీవీఎస్ఓ రవికృష్ణ, టీటీడీ ఎస్ఈ రామచంద్రారెడ్డి ఉన్నారు.

టాస్క్‌ఫోర్స్ విస్తృత తనిఖీలు



రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ డాగ్‌స్క్వాడ్

తిరుపతి సిటీ: తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ డాగ్‌స్క్వాడ్ బృందాలు శనివారం తనిఖీలు నిర్వహించాయి. సంక్రాంతి పండగలు రానున్న కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ హరినాథ్‌బాబు తెలిపారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల లగేజీలు, రైల్వే స్టేషన్‌లోని పార్శిల్ కార్యాలయంలో ఉన్న లగేజీలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయించారు. డీఎస్పీ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతం కావడంతో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్‌తోపాటు ముందు వైపు నున్న కార్లు, వాహనాలు, చుట్టూ ఉన్న హోటళ్లలో కూడా సోదాలు చేశారు. రిజర్వు ఇన్‌స్పెక్టర్ మురళీధర్, ఆర్ఎస్ఐలు విజయ్, వాసులతోపాటు డాగ్స్ ట్రైనర్లు వరప్రసాద్, ఆటవీ అధికారి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మా- డి విద్యార్థుల దీక్ష విరమణ



పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింప చేయిస్తున్న నాయకులు

తిరుపతి (అలిపిరి): ఉపాధి అవకాశాలు కల్పించాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట 11 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న ఫార్మా – డి విద్యార్థులు మంత్రి కామినేని హామీతో దీక్షలు విరమించారు. ఉదయం దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులు భానుప్రకాష్ రెడ్డి, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులతో చర్చించారు. భానుప్రకాష్‌రెడ్డి మంత్రి కామినేని శ్రీనివాస్‌కు ఫోన్ చేసి ఫార్మా–డి విద్యార్థులతో మాట్లాడించారు. స్పందించిన మంత్రి ఈనెల 22న అమరావతికి రావాలని సూచించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఫార్మా–డి విద్యార్థులు దీక్షను విరమించారు.

ఫార్మా–డి విద్యార్థుల ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు

తిరుపతి అర్బన్: ఫార్మా–డి విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రుద్రరాజు శ్రీదేవి మద్దతు పలికారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద విద్యార్థులు 11 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షలకు శనివారం శ్రీదేవి హాజరై సంఘీభావం తెలిపారు.

సీకాం ఎగ్జిబిషన్‌కు 3 వేల మంది హాజరు


వినియోగదారుల కోర్టు నమూనా ప్రదర్శన

యూనివర్సిటీక్యాంపస్: సీకాం డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కామర్స్ ఎగ్జిబిషన్‌ను ఇప్పటి వరకు 3 వేల మంది తిలకించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ టీ.సురేంద్రనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో అనేక అంశాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. మదనపల్లెలోని వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారం ఎగ్జిబిషన్ తిలకించి ఎంతో మెచ్చుకున్నారన్నారు. ఆదివారం సాయంత్రం వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, ఆసక్తి కల్గిన వారు తిలకించవచ్చని సూచించారు.

బ్యాంకు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

సాక్షి, తిరుమల: తిరుమలలోని బ్యాంకు సముదాయాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఏఎస్‌పీ మురళీకృష్ణ ఆదేశించారు. శనివారం స్థానిక పోలీసు కాంప్లెక్స్‌లో తిరుమలలోని వివిధ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రక్షణ, బ్యాంకు, ఖాతాదారుల భద్రతలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకు సముదాయాలు ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు బాధ్యత కూడా బ్యాంకులే తీసుకోవాలని కోరారు. బ్యాంకుల ద్వారా టీటీడీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వ్యక్తిగత సమాచారాన్ని పోలీసుశాఖకు అందించాలని సూచించారు. సీఐలు వెంకటరవి, తులసీరామ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నగదు బ్యాగు అప్పగింత


భక్తుడికి నగదు సంచి అప్పగిస్తున్న సీఐ

సాక్షి, తిరుమల: తిరుమలలో భక్తుడు పోగొట్టుకున్న నగదు బ్యాగును రక్షక్ పోలీసులు గుర్తించి అప్పగించారు. ప్రకాశం జిల్లా టంగుటూరుకు చెందిన ఆనందరావు నగదు బ్యాగు ట్యాక్సీలో తప్పిపోయింది. అక్కడే ఉన్న రక్షక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కారును గుర్తించి రూ.46,200 నగదు బ్యాగును స్వాధీనం చేసుకుని, టూ టౌన్ సీఐ వెంకటరవి ద్వారా భక్తుడికి అప్పగించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు


ఎల్‌వీ సుబ్రహ్మణ్యం


తెలంగాణ సీఎస్ ఎస్పీ.సింగ్


జమ్మూ-కశ్మీర్ మంత్రి దళ్‌జిత్ సింగ్,


ఇంటెలిజెన్స్ ఐజీ శ్రీనివాస్

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం పలువు రు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో టీటీడీ మాజీ ఈఓ ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఎస్పీ.సింగ్, జమ్మూ–కశ్మీర్ మంత్రి దళ్‌జిత్ సింగ్, విజయవాడ ఇంటెలిజెన్స్ ఐజీ శ్రీనివాస్, ఆధ్యాత్మిక ప్రవచకులు ప్రేమ పాండురంగ, గీతమనీస్ స్వామిజీ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.


గీతమనీస్ స్వామిజీ

ఉగాదికల్లా డీపీపీ వెబ్ అప్లికేషన్

తిరుపతి అర్బన్: టీటీడీ సనాతన హిందూ ధర్మ ప్రచారంలో ఎక్కువ మందిని భాగస్వాములు చేసేందుకు రూపొందిస్తున్న ధర్మ ప్రచార పరిషత్ (డీపీపీ) వెబ్ అప్లికేషన్ విధానం ఉగాదికల్లా సిద్ధం కావాలని టీటీడీ తిరుపతి జేఈఓ పోలా భాస్కర్ తెలిపారు. వివిధ టీటీడీ ప్రాజెక్ట్‌ల పనితీరు, ఐటీ విభాగం కార్యక్రమాలపై శనివారం ఆయన శ్వేత భవనంలో అధికారులతో సమీక్షించారు. జేఈఓ మాట్లాడుతూ వెబ్ అప్లికేషన్ ద్వారా ఎక్కువ మంది భక్తులను ధార్మిక యజ్ఞంలో పాల్గొనేలా చేయవచ్చని తెలిపారు. ఈ విధానంలో పదేళ్ల వయసు కలిగిన బాలురు నుంచి వృద్ధుల వరకు సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. దేశ, విదేశాల్లో నిర్వహించే ధార్మిక కార్యక్రమాల్లో నిష్ణాతులైన వారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. స్తోత్ర పఠనం, భజనలు నిర్వహించేవారు, ఉపన్యాసకులు, ఆలయాల నిర్వాహకులు, ధార్మిక స్వచ్ఛంద సేవకుల సేవలను వినియోగించుకోనున్నట్లు జేఈఓ వెల్లడించారు. ధర్మ ప్రచార పరిషత్‌లో సభ్యత్వం పొందడం ద్వారా ఈ విభాగం వెబ్‌సైట్‌లోని 100 పేజీలలోపు వివిధ ఆధ్యాత్మిక గ్రంథాలు, అన్నమయ్య సంకీర్తనలు, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ రూపొందించే సీడీల్లోని కీర్తనలను ఉచితంగా పొందే సౌలభ్యం కల్పిస్తున్నామన్నారు. ఆల్ ప్రాజెక్ట్స్ స్పెషలాఫీసర్ ముక్తేశ్వరరావు, ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఐటీ విభాగాధిపతి శేషారెడ్డి, పీఆర్వో తలారి రవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణ ప్రసాద్, టీసీఎస్ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి జేఈఓ పోలా భాస్కర్

తిరుమలలో ముగ్గురు పాతనేరస్తుల అరెస్ట్

సాక్షి, తిరుమల: తిరుమలలో శనివారం ముగ్గురు పాతనేరస్తులను క్రైంపోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ తులసీరామ్ కథనం మేరకు వివరాలు. గత నెల 27న అనంతపురం జిల్లా హిందూపురంకు చెందిన హర్షవర్ధన్‌ను అరెస్ట్ చేశారు. అతనితోపాటు వచ్చి తప్పించుకున్న పాతనేరస్తుడు ప్రకాష్ అలియాస్ రవి (30)ని శనివారం పీఏసీ వద్ద అరెస్ట్ చేశారు. అతనితోపాటు కర్ణాటకకు చెందిన మల్లికార్జున్, ఖాజా అలియాస్ సతీష్ ఇద్దరినీ కూడా అదుపులోకి తీసుకుని విచారించారు. వీరంతా గతంలో తిరుమలతోపాటు తిరుపతి, తిరుచానూరు, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో పలు నేరాలకు పాల్పడినట్టు తేలింది. ఆముగ్గురిపై అరెస్ట్ వారెంట్లు కూడా ఉన్నట్టు గుర్తించారు.


పాతనేరస్తులను చూపిస్తున్న సీఐ

సహస్రదీపాలంకార సేవలో కేంద్ర మంత్రి



సాక్షి, తిరుమల: కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు శనివారం తిరుమల వచ్చారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో మంత్రి పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. డెప్యూటీ ఈఓ ఈసీ శ్రీధర్, ఓఎస్‌డీ లక్ష్మీనారాయణయాదవ్, పారుపత్తేదార్ రామచంద్ర, క్రాంతి ఉన్నారు.

భర్తీకి 'నో'టిఫికేషన్లు

▶ Iవ పేజీ తరువాయి

భర్తీ చేశారు.

పద్మావతి యూనివర్సిటీలో...

శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఇప్పటి వరకు 17 పోస్టులకు రెండు విడతలుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. ప్రభుత్వం 18 పోస్టులకు అనుమతి ఇవ్వగా 17 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు జారీ చేశారు. మొదటి విడతలో 11 అసిస్టెంట్, ఒక అసోసియేట్, రెండవ విడతలో 5 అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా..

- ఇంజనీరింగ్ కళాశాలలో 6 పోస్టులకు సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సు కింద అనుమతించారు.
- పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 20 పోస్టులను మార్పు చేశారు.
- ఇంజినీరింగ్ కళాశాలలో కీలకమైన ప్రిన్సిపల్ పోస్టులను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మార్చారు..
- యూజీసీ మంజూరు చేసిన ఇంగ్లిష్, ఉమెన్ స్టడీస్ సోషియల్ వర్క్ విభాగాల్లో పోస్టులను సెల్ఫ్ సపోర్టింగ్ నడుస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలకు బదిలీ చేశారు.
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం వర్సిటీల్లో చేపట్టే అన్ని రకాల టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు రాతపరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ అయినా... పోస్టులు భర్తీచేయకుండా ఉన్న బ్యాక్‌లాగ్ టీచింగ్ , నాన్‌టీచింగ్ పోస్టులకు రాతపరీక్షలు నిర్వహిస్తారా? లేక మినహాయింపు ఇస్తారా? అన్న మీమాంస అభ్యర్థుల్లో ఉంది.
- మొత్తం మీద సుదీర్ఘ విరామం తరువాత చేపట్టిన అధ్యాపకుల పోస్టుల భర్తీ ప్రక్రియ ఆశావహులు, అభ్యర్థులకు కునుకులేకుండా చేస్తోంది.

రేషనలైజేషన్‌తో చిక్కులు

వివిధ విభాగాల్లో పోస్టులపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగస్టు 10న హైపర్ కమిటీని నియమించింది. వాస్తవానికి ఈ కమిటీ ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఈ కమిటీ 2015 అక్టోబర్ 31న నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జూన్ 30న వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్టుల భర్తీకి అనుమతిస్తూ జీఓలు జారీ చేసింది. అయితే ఈ రేషనలైజేషన్ ప్రక్రియలో అనేక అవకతవకలు చోటు చేసుకోవడంతో అభ్యర్థుల అవకాశాలు దెబ్బతింటున్నాయి.

- ఎస్వీయూలో 55 పోస్టులను ఒక విభాగం నుంచి మరో విభాగానికి మార్పు చేశారు. అలాగే అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టులను అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుగా మార్చారు. దీనివల్ల పదోన్నతి పొందేవారికి నష్టం కలుగుతుంది.
- ఉదాహరణకు ఎస్వీయూ ఉర్దూ విభాగంలో ఓ ప్రొఫెసర్ పోస్టును అసిస్టెంట్‌గా మార్చారు. మరో రెండు అసిస్టెంట్ పోస్టులను లా విభాగానికి బదిలీ చేశారు. దీనివల్ల అక్కడ పోస్టులు లేకపోయాయి. దీన్ని వ్యతిరేకిస్తూ ఉర్దూ విభాగానికి చెందిన అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సంఘటన స్థలంలో మృతిచెందిన రోసిరెడ్డి

తిరుచానూరు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన తిరుచానూరు ఆర్‌కె కల్యాణమండపం వద్ద శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే తిరుచానూరుకు చెందిన రోసిరెడ్డి (45) ముళ్లపుడిలో నివాసం ఉంటున్నాడు. శనివారం రాత్రి ద్విచక్రవాహనంపై ఇంటికెళుతుండగా ఓ ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు ఆర్‌కె కల్యాణమండపం మలుపు వద్ద వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో రోసిరెడ్డి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. బస్సు డ్రైవర్ పరారయ్యాడు. తిరుచానూరు సీఐ భాస్కర్ స్కూల్ బస్సును స్వాధీనం చేసుకుని కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేడుకగా త్యాగరాజస్వామి బహుళ పంచమి

తిరుపతి కల్చరల్: లక్ష్మీపురం సర్కిల్ సమీపంలోని అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వనాథ స్వామి ఆలయ ఆవరణలో మహర్షి క్రిష్ణానందస్వామి ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజస్వామి బహుళ పంచమి మహోత్సవం శనివారం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా త్యాగరాజస్వామికి పుష్పాంజలి ఘటించారు. ఆలయ కార్యదర్శి రవికుమార్ రెడ్డి నేతృత్వంలో సంగీత సామ్రాట్ పుదుక్కోట్టై రామనాథం, అలుగురు సత్యనారాయణ, భారతీయ విద్యాభవన్ అధ్యాపకులు సుబ్రమణ్యం పర్యవేక్షణలో కళాకారులు విష్ణు, జగదీష్, ఆర్.మాధవీలత, రాజేశ్వరి, గాయత్రి సద్గురు త్యాగరాజస్వామి పంచ రత్న కీర్తలను, వివిధ భక్తి సంకీర్తలను సుమధురంగా గానం చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. వీరికి వయోలిన్‌పై పుదుక్కోటై రామనాథం, కేశవులు, రవికుమార్, మృదంగంపై శ్రీరాములు, గోపాల్, హరిప్రసాద్, విద్యాధర్, ఘటంపై కృష్ణ, మోర్సింగ్‌పై ప్రసాద్, కంజీరాపై సత్యనారాయణ చక్కటి సహకారం అందించి రక్తికట్టించారు.

జేసీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి అర్బన్: తిరుపతి జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన ఏడాది క్యాలెండర్‌ను తిరుపతి జేఈవో పోల భాస్కర్ ఆవిష్కరించారు. ఈ మేరకు శనివారం శ్వేత భవనంలో తనను కలిసిన జేసీఐ అధ్యక్షుడు ఎన్‌బీ హర్షవర్ధన్‌రెడ్డితో కలసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ కార్యదర్శి మణిసందీప్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, నామా రాజేష్, చంద్రశేఖర్, జయశీల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసంకల్ప యాత్రలో శ్రీనివాసపురం వద్ద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడుస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు విరూపాక్షి జయచంద్రారెడ్డి

హక్కులపై అవగాహన అవసరం

తిరుపతి లీగల్: రాజ్యాంగం కల్పించిన హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శశిధర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలోని ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్‌లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చట్టాలు, హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. బాలల హక్కులు, వివిధ చట్టాలపై న్యాయమూర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కోర్టుల్లో ఉచిత న్యాయం ఎలా పొందవచ్చు. తదితర విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్ ప్రిన్సిపల్



సదస్సులో ప్రసంగిస్తున్న జడ్జి శశిధర్‌రెడ్డి

వెంకటేశ్వరరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

మహిళలకు రక్షణగా ఉన్న మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తిరుపతి మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయికుమారి తెలిపారు. తిరుపతి మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎమ్మార్‌పల్లి సమీపంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి సాయికుమారి మాట్లాడుతూ కోర్టుల్లో న్యాయవాదిని నియమించుకునే శక్తిలేని మహిళలు, మండల న్యాయసేవ అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమించుకుని న్యాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.మహిళలకు ప్రత్యేకంగా రాజ్యాంగం అనేక హక్కులను కల్పించిందని వాటిపట్ల మహిళలు అవగాహన కల్గి ఉండేందుకే న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ మహిళా చట్టాలపై న్యాయమూర్తి హాస్టల్‌లోని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టళ్ల వార్డెన్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

దామినేడు గృహాలను వేగవంతంగా పూర్తిచేయండి



గృహసముదాయాలను పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్

తిరుపతి తుడా : దామినేడు సమీపంలో నూతనంగా నిర్మించిన గృహసముదాయాలను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. కమిషనర్ హరికిరణ్‌తో కలసి శనివారం మధ్యాహ్నం దామినేడు గృహసముదాయాలను కలెక్టర్ పరిశీలించారు. వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తిచేసి సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించి గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

అందుబాటులో కౌంటర్లు

దామినేడు గృహసముదాయాల లబ్ధిదారులు వారి వాటా చెల్లించేందుకు వీలుగా కార్పొరేషన్ కార్యాలయంలోని వైఎస్సార్ భవనంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ బాలస్వామి తెలిపారు. లబ్ధిదారులతో శనివారం సమావేశమైన ఆయన 8వ తేదీలోపు లబ్దిదారులు రూ.40వేలు వాటా రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. 10వ తేదీ లక్కీడ్రా నిర్వహించి ప్లాట్‌లను కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు.

ఐదుగురికి రిమాండ్

తిరుపతి లీగల్: అటవీప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి ఎర్రచందనం దుంగలను నరికి తరలించడమే కాకుండా అదుపులోకి తీసుకోబోయిన పోలీసులపై మారణాయుధాలతో హత్యాయత్నం చేసిన కేసులో ఐదుగురికి ఈనెల 19వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయ శనివారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతికి చెందిన ఆటోడ్రైవర్లు షేక్ నయీముల్లా అలియాస్ చోటూ, షేక్ మహమ్మద్ అలీ, డి.సతీష్, కేరళ చరణ్‌కుమార్ అలియాస్ చిడ్డూ, జీపుడ్రైవర్ టి.చంద్రశేఖర్ అలియాస్ చిన్నాలను గాజులమండ్యం పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. గాజులమండ్యం ఎస్సై కెనడీ ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద 13 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

చైన్‌స్నాచర్‌కు రిమాండ్

తిరుమల నడకదారిలో 2016 జూలై 4న ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఓ మహిళ మెడలోని 47 గ్రాముల మంగళ సూత్రాన్ని లాక్కెళ్లిన కేసులో బెంగళూరు జేసీనగర్‌కు చెందిన బి.ప్రకాష్ అలియాస్ రవికి ఈనెల 20 వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు శనివారం ఆదేశాలు జారీ చేశారు. తిరుమల సీసీఎస్ పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

పేలుడు పదార్థాలు కల్గిన వ్యక్తులకు రిమాండ్

తిరుపతి లీగల్: తిరుమలలో పేలుడు పదార్థాలను నిల్వ ఉంచిన కేసులో ఇద్దరికి ఈనెల 20వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు శనివారం ఆదేశాలు జారీ చేశారు. తిరుమలలో గోగర్భం వెనుక భాగంలోని తిరువెంకటపాదం ఫేజ్ – 3 వద్ద టీటీడీ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తోంది. అక్కడ కొండరాళ్లు పగులగొట్టడానికి కాంట్రాక్టర్ జిలెటిన్‌స్టిక్స్, డిటోనేటర్‌లను తెప్పించి వాటిని పేలుస్తుండడంపై సీపీఎం, సీపీఐకు చెందిన నాయకులు సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. దీనిపై టీటీడీ ఏవీఎస్‌ఓ విజిలెన్స్ ఆఫీసర్ ఎం. శ్రీనాథ్ రెడ్డి గత ఏడాది డిసెంబర్ 17వ తేదీ తనిఖీ నిర్వహించారు. అనంతపురం జిల్లాకు చెందిన దేవరకొండ గంగాధర్, అంకినాగరాజుల వద్ద 24 జిలేటిన్‌స్టిక్స్, 38 డిటోనేటర్ కనెక్టడ్ కేబుల్ వైర్లు ఉండడాన్ని ఏవీఎస్‌ఓ గుర్తించారు. ఇద్దరిపై తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శనివారం ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

సౌత్‌జోన్ జూడో పోటీలకు ఎస్వీయూ జట్టు

తిరుపతి స్పోర్ట్స్ : అంతర విశ్వ విద్యాలయాల జూడో పోటీలకు ఎస్వీ యూనివర్శిటీకి చెందిన పురుషుల జట్టును ఎంపిక చేసినట్టు ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కృష్ణమూర్తి తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జట్టు వివరాలను వెల్లడించారు. ఈనెల 9వ తేదీ నుంచి చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో అంతర విశ్వవిద్యాలయాల పురుషుల సౌత్‌జోన్ జూడో పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు నలుగురితో కూడిన ఎస్వీయూ జట్టును ఎంపిక చేసినట్లు చెప్పారు. అందులో ఆర్.మురళీ నాయక్, ఆర్.తిరుపాల్ నాయక్ (ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి), కె.సుధాకర్ (సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, సి.గొలపలి), కె.గిరీష్ (ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తిరుపతి) ఉన్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా సౌత్‌జోన్ జూడో పోటీలకు ఎంపికైన జట్టుకు మేనేజర్‌గా కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ డాక్టర్ పి.మునిక్రిష్ణయ్య వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో సౌత్‌జోన్ పోటీలకు వెళ్తున్న జట్టును ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.సవరయ్య, ప్రొఫెసర్ శ్యామ్ డేవిడ్ అభినందించారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు పంచిపెట్టారు.



సౌత్‌జోన్ జూడో పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ క్రిష్ణమూర్తి

కార్పొరేట్ టోర్నీలో బోణీ చేసిన ఎస్వీయూ

తిరుపతిలో నిర్వహిస్తున్న కార్పొరేట్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌లో ఎస్వీయూ బోణి చేసింది. గత నెల 30 నుంచి ఎమరాల్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎస్వీయూ, తుమ్మలగుంట వైఎస్ఆర్ క్రీడామైదానాలలో కార్పొరేట్ ఉద్యోగుల క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నాకౌట్ కంప లీగ్ పద్ధతిలో ప్రతి వారం శని, ఆదివారాలలో మాత్రమే నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు శనివారం రెండవ దశకు చేరుకున్నాయి. శనివారం ఉదయం ఎస్వీయూ క్రీడామైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో ప్రెస్ అండ్ మీడియా, ఎస్వీ యూనివర్శిటీ జట్లు పోటీపడ్డాయి. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్వీయూ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్టు నష్టపోయి 149 పరుగులు చేసింది. 150 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ప్రెస్ అండ్ మీడియా జట్టు నిర్ణీత 20 ఓవర్లో 8 వికెట్టు నష్టపోయి 113 పరుగులు మాత్రమే చేసి, ఓటమి పాలైంది.

వెటర్నరీలో విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వెటర్నరీలో విద్యార్థులు శనివారం రక్తదానం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 72 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్‌ఏ సర్జన్‌రావు ప్రారంభించారు. మెటర్నరీ హాస్పిటల్‌కు చెందిన వైద్యురాలు హరిత విద్యార్థుల నుంచి రక్తం స్వీకరించారు. కళాశాల అసోసియేట్ డీన్ నళినికుమారి, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ కె.సుజాత పాల్గొన్నారు.

స్ప్రింగ్ ఫెస్ట్‌లో విద్యార్థుల సత్తా



యంగ్ మేనేజర్ అవార్డును అందుకుంటున్న హరిప్రియ

తిరుపతి ఎడ్యుకేషన్: నంద్యాలలోని శ్రీరామకృష్ణా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి అండర్ గ్రాడ్యుయేట్ మీట్ స్ప్రింగ్ ఫెస్ట్–2018లో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. బీబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థిని హరిప్రియ యంగ్ మేనేజర్ అవార్డుతో పాటు పేపర్ ప్రజంటేషన్‌లో తృతీయ స్థానం సాధించింది. భరత్‌కుమార్ రెడ్డి స్టాక్ గేమ్‌లో ప్రథమ స్థానం సాధించాడు. వీరితో పాటు వెంకటేష్, శైలేంద్ర, వంశీకృష్ణ ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు ఎమరాల్డ్స్ డైరెక్టర్లు విశ్వనాథ్, గిరిధర్ తెలిపారు. విద్యార్థులను అసిస్టెంట్ డైరెక్టర్ మునిరత్నం, ప్రిన్సిపాల్ జాఫర్‌వల్లి అభినందించారు.

ఐక్యూఏసీ బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ దుర్గాభవాని

తిరుపతి అన్నమయ్య సర్కిల్: మహిళాయూనివర్శిటీలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్(ఐక్యూఏసీ) కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను వర్శిటీ వీసీ దుర్గాభవాని శనివారం ఆవిష్కరించారు. ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య ఎ.జ్యోతి మాట్లాడుతూ మహిళా వర్శిటీలో ఫిబ్రవరి 15, 16వ తేదీలలో ఐక్యూఏసీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్రొఫెసర్ మమత, రెక్టార్ ప్రొఫెసర్ ఉమ, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వివాదాస్పద ఫ్లెక్సీలొద్దు

తిరుపతి క్రైం: వివాదాస్పదంగా ఉండే ఫ్లెక్సీలను తయారు చేయకూడదని ఈస్ట్ సబ్ డివిజినల్ డీఎస్పీ మునిరామయ్య సూచించారు. శనివారం నగరంలోని ఫ్లెక్సీషాపుల యజమానులతో డీఎస్పీ సమావేశమయ్యారు.



ఫ్లెక్సీ షాప్ యజమానులతో మాట్లాడుతున్న డీఎస్పీ మునిరామయ్య

ఆయన మాట్లాడుతూ కొన్ని ఫ్లెక్సీల వల్ల కొందరి మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. అలాంటివి ఏవైనా వస్తే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఇకపై వివాదాస్పద ఫ్లెక్సీలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచి, అలాంటివి తయారు చేశారని తెలిస్తే ప్రింటింగ్ ప్రెస్‌ను మూసేవిధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అణు పరిశోధనలకు మూలం ...క్వాంటమ్



సదస్సుకు హాజరైన ప్రతినిధులు



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అనటోలి కీఫెట్స్

యూనివర్సిటీక్యాంపస్: అణుశక్తికి సంబంధించిన పరిశోధనలు పురోగతి చెందడానికి 20వ శతాబ్దంలో వచ్చిన క్వాంటమ్ సిద్ధాంతమే మూలమని ఆస్ట్రేలియాకు చెందిన ఫిజిక్స్ ప్రొఫెసర్ అనటోలి కీఫెట్స్ పేర్కొన్నారు. తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)లో ద ఇండియన్ సొసైటీ ఆఫ్ అటామిక్ అండ్ మాలిక్యులర్ ఫిజిక్స్ 7వ వార్షిక సదస్సు శనివారం ప్రారంభమైంది. అనటోలి కీఫెట్స్ కీలకోపన్యాసం చేశారు. తిరుపతి ఐఐటీతో కలిసి, ఐసర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది. సదస్సును ప్రారంభించిన ఐసర్ డైరెక్టర్ గణేషన్ మాట్లాడుతూ తిరుపతిలో జాతీయ విద్యా సంస్థలైన ఐఐటీ, ఐసర్‌లు కలిపి ఇలాంటి సదస్సు నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ సదస్సుకు 100 మంది దేశీ ప్రతినిధులు, 25 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారన్నారు. లేజర్ కూలింగ్, అటామిక్ క్లాక్ తదితర అంశాలపై సదస్సులో చర్చ జరుగనుందన్నారు. ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటీ, ఐసర్ సంస్థలు పరస్పరం ఒకదానికొకటి సహకారం అందించుకుంటాయన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ చమన్ మెహతా, అధ్యాపకులు కృష్ణకుమార్, ప్రణవ్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

తిరుపతి ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరిపెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మకు యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. బైరాగిపట్టెడలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకుడు బండి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌తో పదవీవిరమణ అనంతరం ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు పొందే వెసులుబాటు ఉండదన్నారు. ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, మాలతి, కవిత, సుధ, గిరిజాకుమారి, సుబ్రమణ్యం, సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సుగుణమ్మకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

‘చెత్త’శుద్ధితో

తిరుపతి తుడా: స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా పలువార్డుల్లో ఆన్‌సైట్ కంపోస్టలను ఏర్పాటు చేశారు. 45వ వార్డులో శనివారం ఆన్‌సైట్ కంపోస్ట్‌ను ఎంఈ జానీ, స్పెషల్ ఆఫీసర్ మురళీగౌడ్, డీఈ గోపాలకృష్ణా, ఏఈ లలిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం ప్రారంభించారు. ఇళ్లల్లో ఉత్పత్తి అయ్యే తడి చెత్తతో పాటు ఆకులు, పువ్వుల వంటి వాటితో స్థానికంగా ఎరువుల తయారీ కోసం ఈ కంపోస్టలను ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.



ఎస్వీసీఈలో సాంకతిక సదస్సు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఎన్‌ఏఆర్‌ఎల్‌కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర ప్రసాద్ ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఆయన తన ప్రసంగంలో విద్యుత్ అయస్కాంత వర్ణపట పరికరాలు, ఫ్రీక్వెన్సీ డొమైన్లు, రేడియో బ్యాండ్లను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, ఎస్వీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఈఈఈ విభాగాధిపతులు కృష్ణమోహన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



అలరించిన పంచరత్న కీర్తనలు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయ నాదనీరాజనం వేదికపై శనివారం గాత్రకచేరి భక్తులను అలరించింది. చెన్నైకి చెందిన డాక్టర్. రాజేశ్వరి శ్రీపతి, శిష్య బృందం ఈ ప్రదర్శన నిర్వహించారు. తొలుత గణపతి శ్లోకంతో ప్రారంభించి, త్యాగరాజు వర్ధంతి సందర్భంగా త్యాగరాజ పంచరత్న కీర్తనలు ఆలపించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

11న ఎస్‌డీహెచ్ఆర్‌లో ఇంటర్వ్యూలు

యూనివర్సిటీక్యాంపస్: రాష్ట్ర నైపుణ్యాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11న స్థానిక న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాలలో అపోలో ఫార్మసీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డి.ఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులని సూచించారు. పూర్తి వివరాలకు 9505601887కు ఫోన్ చేయాలని కోరారు.

అందరి సహకారంతో ఉత్తమ పాలన

యూనివర్సిటీక్యాంపస్: అందరి సహకారంతో ఉత్తమ పాలన అందించానని ఎస్వీయూ రెక్టార్ మచ్చా భాస్కర్ పేర్కొన్నారు. ఎస్వీయూ రెక్టార్‌గా రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. 2016 జనవరి 6న రెక్టార్‌గా బాధ్యతలు చేపట్టిన తాను వీసీ సహకారంతో వర్సిటీ అభివృద్ధిలో పాలు పంచుకున్నానన్నారు. నాక్ రేటింగ్‌లో ఎస్వీయూకు ఎ ప్లస్ రావడం, జాతీయ సైన్స్ కాంగ్రెస్, వీసీల సదస్సుల నిర్వహించడం తనకు సంతృప్తి ఇచ్చిందన్నారు. తనకు పలు అవార్డులు, రివార్డులు లభించడంతో పాటు అనేక సంస్థల నుంచి వర్సిటీ మెరుగైన ర్యాంకులు సాధించిందన్నారు. రాబోయే రోజుల్లో వర్సిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.

ఈఈఈ లో పీహెచ్‌డీ

యూనివర్సీటీ క్యాంపస్: శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన ఎ. హేమశేఖర్‌కు పీహెచ్‌డీ లభించింది. ఈయన ప్రొఫెసర్ ఎ. లక్ష్మీదేవి పర్యవేక్షణలో ‘కంప్యూటేషనల్ ఇంటలిజెన్స్ టెక్నిక్స్ టూ ఇంప్రూవ్ ద ఫర్మామెన్స్ ఆఫ్ పవర్ ట్రాన్స్‌విషన్ సిస్టం యూజింగ్ ఫ్యాక్ట్స్ డివైజెస్’ అంశంపై పరిశోధన చేశారు. ఈయన వేము ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



హేమ కుమార్

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

రుణపడి ఉంటాం



మహానేత వైఎస్సార్ హయాంలో రుణమాఫీ అయ్యినందుకు కృతజ్ఞతగా జననేతకు స్వీటు తినిపిస్తున్న దంపతులు

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్చాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్చాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.